పెద్దపల్లి జిల్లా, ముత్తారం మండలం, మానేరు తీర ప్రాంతంలో గత మూడు రోజులుగా పులులు సంచరిస్తున్నాయి. దీంతో అటవీ, పోలీసు శాఖ అధికారులు పులుల ఆనవాళ్లు గుర్తించేందుకు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నా రు. సోమవారం మండలంలోని మచ్చుపేట గ్రామ శివారు బహుగుళ్ల గుట్టలో పశువుల మందపై నాలుగు పులులు దాడి చేయడంతో రెండు ఆవులు మృతి చెందాయి.

సేంద్రీయానికి 'తెలంగాణ సిరి'

- రసాయన ఎరువులతో కూరగాయలు, పండ్ల తోటలు, పంటలన్నీ విషతుల్యం
- సేంద్రీయ ఎరువుల వాడకంపై రైతులను చైతన్యం చేస్తాం
- అగ్రోస్ తెలంగాణ సిరి సిటీ కంపోస్ట్ ఎరువులను మార్కెట్‌లోకి విడుదల చేసిన మంత్రి నిరంజన్ రెడ్డి

మన తెలంగాణ/హైదరాబాద్: సేంద్రియ ఎరువుల వాడకంపై రైతులను చైతన్యం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. పంటల అధిక ఉత్పత్తి పేరుతో రైతులకు రసాయనిక ఎరువులను అలవాటు చేశారని దీంతో సేంద్రియ ఎరువుల వాడకం తగ్గిందన్నారు. తెలంగాణ రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తెలంగాణ సిరి సిటీ కంపోస్ట్ సేంద్రీయ ఎరువులను మంత్రి నిరంజన్ రెడ్డి సోమవారం మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సిరి సేంద్రీయ ఎరువులను రైతులు ఆదరించాలన్నారు. గతేడాది 8.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా వాడరని, ఈ ఏడాది 10.5 లక్షల మెట్రిక్ టన్నులైనా సరిపోయేలా లేదన్నారు. పొలాలకు ఎరువుల వాడకంపై రైతులకు మరింత అవగాహన కల్పించాలన్నారు. దీనిపై రైతులను చైతన్యం చేయడంపై దృష్టి సారించినట్లు చెప్పారు. జిల్లాల వారీగా కార్యక్రమాలు పెట్టి సేంద్రీయ ఎరువల వాడకంపై అవగాహన పెంచాలన్నారు. తెలంగాణలో ఈ ఏడాది దాదాపు 12 లక్షల ఎకరాలలో పచ్చి రొట్ట ఎరువల వాడకాన్ని ప్రోత్సాహించి సాగు చేయించినట్లు తెలిపారు. ఇక ఏడాదికి రెండు సార్లు భూసార పరీక్షలు చేయడంతో పాటు రైతుల పొలాలకు భూసార ఫలితాల కార్డులు ఇస్తామన్నారు. అధిక ఎరువుల మూలంగా కూరగాయలు, పండ్లతోటలు, పంటలన్నీ విషతుల్యమౌతున్నాయన్నారు. జర్మనీలో అక్కడి సర్కార్ చేసిన సూచన మేరకు ఎరువులు వాడిన రైతులకు ఏడాదికి 2500 యూరోలు నజరానా ఇస్తుందన్నారు. మోతాదు మించితే పది రెట్ల జరిమానా వసూలు చేస్తుందన్నారు. అధిక ఎరువులు పంటకు, భూమిమి రెండింటికి చేటు అన్నారు. దీనివల్లనే విదేశీ ఎగుమతులకు అనుమతులు రావడం లేదన్నారు. లండన్‌కు మామిడిపండ్లు ఎగుమతి చేసిన తొలిరైతు తానేనని కరోనా కారణంగా ఈ ఏడాది ఎగుమతి చేయలేకపోయినట్లు వివరించారు. ఆదాయం వస్తే రైతుకు వ్యవసాయంపై ఆసక్తి పెరుగుతందని, నాణ్యమైన పంటలతోనే అది సాధ్యమవుతుందన్నారు. వాతావరణ పరిస్థితులతో పంటల సాగుకు విస్తృత అవకాశం తెలంగాణకు ఉందన్నారు. చెత్త నుంచి ఇప్పుడు కరెంట్, కంపోస్ట్ ఎరువులు తయారు చేస్తున్నట్లు తెలిపారు. భావి తరాల ఆరోగ్యం పట్ల తెలంగాణ ప్రభుత్వ బాధ్యతతో నిర్వహిస్తుందన్నారు. గ్రామాలు, పట్టణాలలో పల్లె, పట్టణ ప్రగతితో ప్రణాళికబద్ధంగా డంపింగ్‌యార్డులు పెట్టి తడి, పొడి చెత్త వేరు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ప్లాస్టిక్ వేస్ట్ పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఈ దేశ వాతావరణ పరిస్థితులు మనసు వివిధ వ్యాధులు, రోగాల నుంచి కాపాడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జనార్ధన్ రెడ్డి, అగ్రోస్ మేనేజింగ్ డైరెక్టర్ రాములు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టుల మృతి

మన తెలంగాణ/చర్ల: తెలంగాణలో మరోసారి మావోయిస్టుల ఎన్‌కౌంటర్లు కలకలం రేపుతున్నాయి. గత కొంత కాలంగా మావోల ఏరివేతపై ప్రత్యేక నిఘా పెట్టిన పోలీసుశాఖ అటవీ ప్రాంతాల్లో వరుస కూంబింగులు నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే చర్ల చత్తీస్‌గఢ్ సరిహద్దులో పోలీసులు మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. సోమవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. మావోయిస్టులు మందుపాతర పేల్చిన గంటల వ్యవధిలోనే పోలీసులు ఎన్‌కౌంటర్ జరపడం గమనార్హం. చర్ల మండలంలోని వడ్డిపేట, పుస్సుగుప్ప అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ ప్రాంతాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ సునీల్ దత్ పరిశీలించారు. మృతుల్లో ఒకరు శ్రీనివాస్‌గా గుర్తించారు. ఘటనా స్థలంలో బ్యారెల్ గన్, ఒక పిస్టల్‌సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాలను జిల్లా ఏరియా ఆస్పత్రికి తరలించారు. తాజా ఎన్‌కౌంటర్‌తో ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లోని ఏజెన్సీ ప్రాంతంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. మరోవైపు కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీలో పోలీసులు మోహరించారు. మావోయిస్టు పార్టీ ఏరియా కమిటీ సభ్యుడు, కమాండర్ దూది దేవాలు అలియాస్ శంకర్‌ను పోలీసులు ఎన్‌కౌంటర్ పేరుతో కాల్చి చంపారని ఆరోపిస్తూ మావోయిస్టు పార్టీ బంద్‌కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. జిల్లా వ్యాప్తంగా పలు ప్రధాన రహదారుల మీద దృష్టి కేంద్రీకరించిన పోలీసులు పెద్ద ఎత్తున తనిఖీలు చేశారు. మావోయిస్టు బంద్ దృష్ట్యా ఏజెన్సీలో ప్రత్యేక బలగాలను మోహరింపజేసి కూంబింగ్ చేపట్టారు. స్పెషల్ పార్టీ బలగాలతో పాటు ఈ దఫా గ్రేహౌండ్స్ దళాలతో సరిహద్దు అటవీ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు. ఈ క్రమంలోనే చర్ల మండలంలో తాజా ఎన్‌కౌంటర్ జరిపారు. మరోవైపు ఏజెన్సీ ప్రాంతాల్లో డీజీపీ మహేందర్ రెడ్డి వరుస పర్యటనల నేపథ్యంలో ఎప్పుడు ఏం జరుగుతుందో అని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఛత్తీస్‌గడ్, మహారాష్ట్రల నుంచి తెలంగాణ లోకి మావోయిస్టుల కట్టడి విషయంలో పోలీసులకు డీజీపీ కఠిన ఆదేశాలు జారీ చేశారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని దిశా నిర్దేశం చేశారు.

90 కేసుల ఘరానా దొంగ అరెస్ట్

- రూ. 16,70,000 విలువ చేసే 30తులాల బంగారు ఆభరణాలు, 829 గ్రాముల వెండి వస్తువులు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన సైబరాబాద్ సిపి విసి సజ్జనార్

మనతెలంగాణ/ సిటిబ్యూరో: ఇళ్లల్లో చోరీలు చేస్తున్న ఘరానా దొంగ, చోరీ సొత్తు దాస్తున్న మరో వ్యక్తిని సైబరాబాద్ కెపిహెచ్‌బి పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి 30తులాల బంగారు ఆభరణాలు, 829గ్రాముల వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.16,70,000 ఉంటుంది. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ విసి సజ్జనార్ తన కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా, ఉప్పనూతల మండలం, అవులోనిబాయి గ్రామానికి చెందిన ఆవుల కిరణ్ కుమార్ అలియాస్ రాహుల్ అలియాస్ కిరణ్ నగరంలోని ఎల్‌బి నగర్, సరస్వతీ నగర్‌లో ఉంటున్నాడు. గతంలో నిందితుడు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 90దొంగతనాలు చేశాడు. అంతేకాకుండా ఎపిలోని రాజమండ్రి, విజయవాడ, గుంటూరు తదితర జిల్లాల్లో చోరీలు చేశాడు. ఖమ్మంలో దొంగతనం చేయడంతో పోలీసులు ఏప్రిల్ 13వ తేదీన అరెస్టు చేసి రిమాండ్ పంపారు. జైలు నుంచి విడుదలైన తర్వాత నగరానికి వచ్చి సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 21 దొంగతనాలు చేశాడు. చోరీ చేసిన వస్తువులను జువెల్లరీ షాపు నిర్వాహకుడు శ్రీనివాసులు వద్ద ఉంచేవాడు. రిసీవర్‌గా పనిచేస్తున్న శ్రీనివాసులను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు నగరంలో నంబర్‌ప్లేట్ లేని బైక్‌పై తిరుగుతు చోరీలు చేస్తున్నాడు. తాళం వేసిన ఇళ్లల్లో చోరీలు చేసి బంగారు, వెండి వస్తువులు దొంగిలిస్తున్నాడు. కెపిహెచ్‌బి డిఐ సైదులు రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా తిరుగుతున్న కిరణ్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా మొత్తం విషయం బయటపడింది. దొంగను పట్టుకున్న కెపిహెచ్‌బి డిఐ సైదులును, సిబ్బందిని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ విసి సజ్జనార్ అభినందించారు.

పబ్బుల్లో జల్సాలు

చోరీలకు పాల్పడుతున్న ఆవుల కిరణ్ చోరీ చేసిన బంగారు ఆభరణాలను రిసీవర్ శ్రీనివాసులు ద్వారా కుదువ బెట్టే వాడు. ఇప్పటి వరకు 60తులాల బంగారు ఆభరణాలు కుదువబెట్టాడు. వచ్చే డబ్బులతో పబ్బులు, స్టార్ హోటళ్లలో జల్సాలు చేసేవాడు.

ప్రణబ్‌కు హైకోర్టు నివాళి

మన తెలంగాణ/ హైదరాబాద్ : భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ మృతికి హైకోర్టు సంతాపం తెలియజేసింది. మొదటి కోర్టు హాల్లో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్రసింగ్ చౌహాన్ అధ్యక్షతన హైకోర్టు జడ్జీలు సమావేశం అయ్యారు. రాష్ట్రపతిగా ప్రణబ్ అందించిన సేవల్ని కొనియాడారు. కొద్దిసేపు మౌనం వహించి శ్రద్ధాంజలి ఘటించారు.

పురపాలక సంఘ కార్యాలయము దుబ్బాక, సిద్దిపేట జిల్లా
టెండర్ నోటీస్
నం. 253/ఎమ్.సి.డి/2020 తేది: 06.09.2020
దుబ్బాక పురపాలక సంఘ పరిధిలో ఎస్.సి.ఎస్.పి ఫండ్ 2020-21 నిధులతో రూ.96.00 లక్షలు సి.సి. రోడ్ల మరియు మురికి కాలువల నిర్మాణము కొరకు ఈ ప్రొక్యూర్‌మెంట్ ద్వారా అభివృద్ధి పనులకు టెండర్ ఆహ్వానించబడినవి. 1. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 05.09.2020న సా. 4.00గం.లకు. 2. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ చివరి తేది: 08.09.2020న సా. 5.00గం.లకు. 3. బిడ్ వ్యాలిడిటి పిరియడ్ 90రోజులు. 4. వివరములకు సంప్రదించు ఫోన్ నెం. 9550226687, 7702900570. పైన తెలిపిన పనికి టెండర్ ద్వారా ఆహ్వానించబడినది. తదుపరి వివరాలకు ఈ ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ www.eprocurement.telangana.gov.in సందర్శించగలరు.
సం/- కమీషనర్, పురపాలక సంఘం దుబ్బాక
DIPR RO NO. 4702-PP/CL/ADVT/1/2020-21, Dt: 07.09.2020

హైదరాబాద్ మహానగర పాలక సంస్థ GHMC
NIT No. GHMC/KC/E/1/22/2020-21, తేది: 05.09.2020
పని పేరు: సివిల్ పని, 17 పనులు. అందనా మొత్తం: రూ. 236.60 లక్షలు, ప్రారంభ తేది & సమయం: 10.09.2020న మ. 3.00 గంటలకు. బిడ్డ స్వీకరణకు ఆఖరి తేది & సమయం: 17.09.2020న మ. 3.00 గంటల వరకు. అధికారి పేరు & చిరునామా, సెల్ నం. శ్రీ డి. కోటేశ్వర్ రావ్, ఇ.ఇ., కాప్రా డివిజన్-1, జిహెచ్‌ఎంసి, సెల్: 9985094468. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- కార్యనిర్వాహక ఇంజినీర్, కాప్రా డివిజన్-1, జిహెచ్‌ఎంసి
DIPR RO NO. 4705-PP/CL/ADVT/1/2020-21, Dt: 07.09.2020

hmda హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ
5వ అంతస్తు, ఆస్ట్ బ్లాక్, స్వర్ణ జయంతి కమర్షియల్ కాంప్లెక్స్, జూబ్లీహిల్స్.
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
NIT.No.: HMDA/DEV/EE/Main.Div/05/2020-21 తేది:04.09.2020
కార్యాలయం నుండి స్వర్ణ జయంతి కమర్షియల్ కాంప్లెక్స్, జూబ్లీహిల్స్ వద్ద ఉన్న పనికొరకు అర్హతగల నమోదిత కాంట్రాక్టర్ల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ పై టెండర్లు కోరుతున్నాము. టెండర్ రాబట్ కొరకు ఆఖరి తేది: 14.09.2020న సా. 3.00గం.ల వరకు తదుపరి వివరములకు కొరకు www.eprocurement.gov.in ను సందర్శించండి.
సం/- కార్యనిర్వాహక ఇంజినీర్, నిర్వహణ విభాగం, హెచ్‌ఎండిఎ
DIPR RO. No.4689-PP/CL/Advt/1/2020-21, Dt.07.09.2020

hmda హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ
7వ అంతస్తు ఆస్ట్ బ్లాక్, స్వర్ణ జయంతి కమర్షియల్ కాంప్లెక్స్, జూబ్లీహిల్స్, హైదరాబాద్ 500038
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
NIT.No.: HMDA/DEV/CE/01/2020-21(3rd call) తేది:07.09.2020
లక్ష్మీ సగర్ వద్ద పిఎల్ ఎన్‌క్లైవ్ యొక్క డౌన్ ర్యాంప్ యొక్క నిర్మాణ పనికొరకు అర్హతగల నమోదిత కాంట్రాక్టర్ల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ పై టెండర్లు కోరుతున్నాము. టెండర్ రాబట్ కొరకు ఆఖరి తేది: 11.09.2020న మ.3.00గం.లకు. తదుపరి వివరములకొరకు https://tender.telangana.gov.in ను సందర్శించండి.
సం/- చీఫ్ ఇంజినీర్, హెచ్‌ఎండిఎ
DIPR RO. No.4686-PP/CL/Advt/1/2020-21, Dt.07.09.2020

TELANGANA STATE POWER GENERATION CORPORATION LIMITED
VIDYUT SOUDHA :: HYDERABAD - 500 082.
FINAL ORDERS TO Sri G. BIKSHAM, JPA O/o. CE/O&M/ KTPS VII Stage
Sri G. Biksham, Junior Plant Attendant O/o. CE/O&M/KTPS-VII Stage was unauthorisedly absent to duty w.e.f 12.02.2018. A Show-Cause Notice/Charge Sheet were issued proposing to impose the penalty of "REMOVAL FROM SERVICE" for the misconduct of unauthorised absence to duty for more than two years i.e., from 12.02.2018 onwards, no reply has been received inspite of paper publication. Final orders were issued on 29.08.2020 duly conforming the punishment of REMOVAL FROM SERVICE. The delinquent is informed that only one appeal lies to the Appellate Authority within three months as per the Regulation 18 of APSEB Employees D&A Regulations, as adopted from the date of publication of this final orders.
Sd/- CHIEF ENGINEER/O&M/KTPS VII Stage
For further Details: " www.tsgenco.co.in

హైదరాబాద్ మహానగర నీటి సరఫరా & మురుగు నీటి పారుదల సంస్థ
O/o. చీఫ్ జనరల్ మేనేజర్ (ఇంజినీరింగ్), O & M సర్కిల్ నం.I, గోషామహల్, హైదరాబాద్-12
ETN. 39 & 40/CGM(E)/O&MC-I/DB-GenI/2020-21 తేది: 02.09.2020

ePT నం.	టెండరు ఐడి	పని పేరు	మొత్తం
39	192184	O & M డివిజన్-2లోని ఎస్‌డి-3, బాలాపూర్ సెక్షన్ క్రింద బాలాపూర్ రోడ్డుపై హఫీజ్ బాబా నగర్‌లో చర్‌గేట్ నుండి డైమండ్ రెస్టారెంట్ వరకు గాలి కవాటాలు మార్పుట.	రూ 16,78,530/-
40	192187	O & M డివిజన్-2లోని ఎస్‌డి-2, యాకుత్‌పుర సెక్షన్ క్రింద దబీర్‌పుర, హుజా కి ఖిడ్కి నాలా వద్ద నాలా క్రాసింగ్‌ను నిరోధించడానికి 200/100 ఎంఎం డయా డిఐ పైప్ లైన్ ఏర్పాటు చేయుట.	రూ 10,61,638/-

1. బిడ్డు వివరాలు & డాక్యుమెంట్లు ఆన్‌లైన్ నందు ePT నం. 39 కొరకు 02.09.2020న సా. 6.00 గంటల నుండి మరియు ePT నం. 40 కొరకు 02.09.2020న సా. 6.30 గంటల నుండి లభ్యమగును. బిడ్డు దాఖలు ముగింపు తేది & సమయం: 09.09.2020న మ. 3.00 గంటలకు.
2) కాంట్రాక్టర్లు/సంస్థలు తదునుగుణంగా జిఫ్ పార్టాల్‌లో సమాచారమును అప్‌లోడ్ చేయవలసిందిగా కోరబడుతున్నారు.
3) తదుపరి వివరాలను http://www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
4) తదుపరి వివరములు O/o. CGM(E)/O&MC-1, గోషామహల్, హైదరాబాద్ (సింగిల్ కవర్ విధానము) వారి కార్యాలయము నుండి పొందవచ్చును.
సం/- చీఫ్ జనరల్ మేనేజర్ (ఇంజినీరింగ్), O&M సర్కిల్ నం. I, గోషామహల్, హైదరాబాద్-012
కస్టమర్ కేర్ సెంటర్-టోల్: 1 155313

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సికింద్రాబాద్ బ్రాంచ్, హైదరాబాద్ జిల్లా, తెలంగాణ-500003.
ఫోన్: 6304903745, ఇ-మెయిల్: bmhyde0814@centralbank.co.in
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2) మరియు 8(6) క్రింద అమ్మకమునకు ఉద్దేశించిన ప్రకటన.
రిజిస్టర్డ్ ఆఫీస్: మెస్సర్స్ రైజ్ హెల్త్‌కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఇ.నం. 8-2-467/3/1, ఫ్లాట్ నం. 301, హిల్ క్రెస్ట్ అపార్ట్‌మెంట్స్, రోడ్ నం. 05, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. కార్పొరేట్ ఆఫీస్: మెస్సర్స్ రైజ్ హెల్త్‌కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లాట్ నం. 46, ఇ.నం. 8-2-277, యుబిఐ కాలనీ, రోడ్ నం. 3, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. రైతుల పేరు: 1) శ్రీమతి తొహరున్నీసా బేగం భర్త ఎం.ఎస్. భాషా, ఇ.నం. 8-2-467/3/1, ఫ్లాట్ నం. 301, హిల్ క్రెస్ట్ అపార్ట్‌మెంట్స్, రోడ్ నం. 5, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, 2) ఎంఎస్ అల్తాఫ్ షామియల్ మహమ్మద్ తండ్రి శ్రీ మహమ్మద్ నజీర్, ఫ్లాట్ నం. 302, సుక్రితి అపార్ట్, అనీల్ హైస్కూల్ ఎదురుగా, బరన్‌పురం, ఖమ్మం-507002. హామీదారుల పేరు: 1) శ్రీ మహమ్మద్ నన్హే భాషా తండ్రి శ్రీ మహమ్మద్ భాషీం సొహెల్, ఇ.నం. 8-2-467/3/1, ఫ్లాట్ నం. 301, హిల్ క్రెస్ట్ అపార్ట్‌మెంట్స్, రోడ్ నం. 5, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, 2) శ్రీ మహమ్మద్ ఎజి భాషా తండ్రి శ్రీ మహమ్మద్ భాషీం సొహెల్, ఫ్లాట్ నం. 20508, ఫేజ్ 13, ఇందు ఫార్చూన్ ఫీల్డ్, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072, 3) శ్రీమతి మహమ్మద్ రియాజున్నీసా భర్త శ్రీ మహమ్మద్ ఎజి భాషా, ఫ్లాట్ నం. 20508, ఫేజ్ 13, ఇందు ఫార్చూన్ ఫీల్డ్, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072, 4) శ్రీ ఆర్ సునీల్ భర్త శ్రీ ఆర్ శ్రీనివాస్ రెడ్డి, ఫ్లాట్ నం. 77 (తర్వ భాగము), గాయత్రి నగర్, జిల్లాలగూడ, నసూర్ నగర్, హైదరాబాద్-500079. సర్వే/సబ్‌డివిజన్.
వివరము: సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సికింద్రాబాద్ బ్రాంచ్ వద్దనున్న మీ రుణఖాతా నంబర్లు 3570126216 & 3570133143కు సంబంధించి, శ్రీమతి తొహరున్నీసా బేగం భర్త ఎం. ఎస్. భాషా మరియు ఎంఎస్ అల్తాఫ్ షామియల్ మహమ్మద్ తండ్రి శ్రీ మహమ్మద్ నజీర్ (మెస్సర్స్ రైజ్ హెల్త్‌కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ యొక్క రైతుల్లు) సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సికింద్రాబాద్ బ్రాంచ్ నుండి రుణ సౌకర్యములు వినియోగించుకున్నారు. సదరు రుణములు తిరిగి చెల్లింపు ఇతరములతో కలుపుకొని షెడ్యూల్ నందు తెలియజేయబడిన అప్పులు తనఖా మరియు కుదువ ద్వారా సెక్యూర్డ్ చేయబడినవి. శ్రీమతి తొహరున్నీసా బేగం భర్త ఎం.ఎస్. భాషా & ఎంఎస్ అల్తాఫ్ షామియల్ మహమ్మద్ తండ్రి శ్రీ మహమ్మద్ నజీర్ (రైతుల్లు) మరియు శ్రీ మహమ్మద్ నన్హే భాషా తండ్రి శ్రీ మహమ్మద్ భాషీం సొహెల్, శ్రీ మహమ్మద్ ఎజి భాషా తండ్రి శ్రీ మహమ్మద్ నజీర్ (రైతుల్లు) మరియు శ్రీ మహమ్మద్ నన్హే భాషా తండ్రి శ్రీ మహమ్మద్ భాషీం సొహెల్, శ్రీ మహమ్మద్ ఎజి భాషా తండ్రి శ్రీ మహమ్మద్ భాషీం సొహెల్, శ్రీమతి మహమ్మద్ రియాజున్నీసా భర్త శ్రీ మహమ్మద్ ఎజి భాషా & శ్రీ ఆర్ సునీల్ భర్త శ్రీ ఆర్ శ్రీనివాస్ రెడ్డి (హామీదారులు) బ్యాంకుకు రావలసిన రుణ బకాయి తిరిగి చెల్లింపులలో విఫలమైనారు. కావున సదరు చట్టము యొక్క సెక్షన్ 13(2) క్రింద మా డిమాండ్ నోటీసు తేది: 17.05.2018 ప్రకారము 17.05.2018 నాటికి రూ. 5,25,52,997/- (రూపాయలు ఐదు కోట్ల ఇరవై ఐదు లక్షల యాభై రెండు వేల తొమ్మిది వందల తొంభై ఏడు మాత్రమే) మరియు అరుపుమీది వడ్డీ, వ్యయములు తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలు మరియు హామీదారులను కోరవలసినది. 60 రోజులలోపున బకాయి మొత్తం తిరిగి చెల్లించనిచో సదరు సెక్యూరిటీలు స్వాధీనం చేసుకొనుట ద్వారా బ్యాంక్ దానికి గల హక్కులు వినియోగించుకొనుటకు తప్పనిసరిఅగును. శ్రీమతి తొహరున్నీసా బేగం భర్త ఎం.ఎస్. భాషా & ఎంఎస్ అల్తాఫ్ షామియల్ మహమ్మద్ తండ్రి శ్రీ మహమ్మద్ నజీర్ (రైతుల్లు) మరియు శ్రీ మహమ్మద్ నన్హే భాషా తండ్రి శ్రీ మహమ్మద్ భాషీం సొహెల్, శ్రీ మహమ్మద్ ఎజి భాషా తండ్రి శ్రీ మహమ్మద్ భాషీం సొహెల్, శ్రీమతి మహమ్మద్ రియాజున్నీసా భర్త శ్రీ మహమ్మద్ ఎజి భాషా & శ్రీ ఆర్ సునీల్ భర్త శ్రీ ఆర్ శ్రీనివాస్ రెడ్డి (హామీదారులు) బకాయి తిరిగి చెల్లింపులో విఫలమైనందున దిగువ సంతకమందారు ఇచ్చిన దిగువ షెడ్యూల్ నందు మరింత విపులముగా వివరించబడిన సెక్యూరిటీలను 20.08.2018 (అక్షి 1 కొరకు), 24.08.2018 (అక్షి 2 కొరకు) మరియు 26.06.2020 (అక్షరం 3 & 4 కొరకు)న స్వాధీనము చేసుకొన్నారు. చట్టము యొక్క సెక్షన్ 13(4) ప్రకారము దానిని అమ్మబడు బ్యాంకుకు పూర్తి అర్హత కలిగియున్నది మరియు అమ్మకము ద్వారా వచ్చిన మొత్తము మరియు వ్యయములు, ఖర్చులు సదిమత్తము బ్యాంకు రాబట్టుకొనుట తదునుగుణముగా ఇచ్చట దిగువ షెడ్యూల్ నందు వివరించబడిన సెక్యూర్డ్ అస్తులను దిగువ సంతకమందారు అమ్మవలెనని భావించుచున్నారు. సదరు అమ్మకము బహిరంగ ప్రణాళికమ నుండి టెండర్లు కోరుట ద్వారా మరియు ఒకటి కంటే ఎక్కువ టెండర్ స్వీకరించబడిన సందర్భములో అర్హత గల టెండరుదారులకు చేలమ నిర్వహించుట ద్వారా రిజర్వు ధర రూ. 143.91 లక్షలు (అక్షి 1 కొరకు), రూ. 34.94 లక్షలు (అక్షి 2 కొరకు), రూ. 54.18 లక్షలు (అక్షి 3 కొరకు) & రూ. 88.40 లక్షలు (అక్షి 4 కొరకు)తో 16.11.2020న ఉద్దేశించబడిన అమ్మకం నిర్వహించబడును. అమ్మకము యొక్క వివరములతో కూడిన నిబంధనలు, అమ్మకం బహిరంగ నోటీసు నందు తెలియజేయబడినది. అమ్మకానికి ఉద్దేశించిన అస్తుల నిర్దేశిత వివరాలు దిగువ తెలుపబడినవి.
స్థిరాస్తుల వివరణ
అక్షి 1: శ్రీమతి తొహరున్నీసా బేగం భర్త దా॥ మహమ్మద్ నన్హే భాషా పేరున ఉండి తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బంజారాహిల్స్, రోడ్ నం. 5 (వెనుకవైపు), వద్ద ఉన్న మున్సిపల్ నం. 8-2-467/3/1 గల ఆవరణలోని మొత్తం 1150 చదరపు భూమిలో 95 చదరపు విస్తీర్ణము గల భూమి అవిభాజ్యభాగాలతో పాటు "హిల్ క్రెస్ట్"గా పిలువబడే భవనములోని 2665 చదరపు (కామన్ ఏరియాలతో సహా) విస్తీర్ణము గల 2వ అంతస్తులోని ఫ్లాట్ నం. 301 (పిటి మున్సిపల్ నం. 8-2-467/3/1/301) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: స్టైయర్ కేస్, ఫ్లాట్ నం. 302, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం.
అక్షి 2: దా॥ మహమ్మద్ నన్హే భాషా తండ్రి లేట్ శ్రీ భాషీం సొహెల్ పేరున ఉండి హైదరాబాద్ (తెలంగాణ రాష్ట్రం), మలక్‌పేట్, అన్వర్‌షెడ్ వద్ద ఉన్న 1019 చదరపుగజాలలోని 45 చదరపు విస్తీర్ణము గల భూమి అవిభాజ్యభాగాలతోపాటు కామన్ ఏరియాలు మరియు పార్కింగ్‌తో సహా 1213 చదరపు ఫ్లింత్ ఏరియా విస్తీర్ణము గల ఆవరణ నం. 16-2-738/1లోని "అంబర్నాథ్ అపార్ట్‌మెంట్స్"లోని 4వ అంతస్తులో ఫ్లాట్ నం. 402 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఫ్లాట్ నం. 401, తూర్పు: ఫ్లాట్ నం. 403 మరియు ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం.
అక్షి 3: శ్రీ మహమ్మద్ ఎజి భాషా తండ్రి శ్రీ మహమ్మద్ భాషీం సొహెల్ & శ్రీమతి మహమ్మద్ రియాజున్నీసా భర్త శ్రీ మహమ్మద్ ఎజి భాషా పేరున ఉండి రంగారెడ్డి జిల్లా (తెలంగాణ), శేరిలింగంపల్లి మండ, చందానగర్ గ్రా॥ వద్ద ఉన్న చందానగర్ గ్రామంలోని సర్వే నం. 275 (భాగము)లోని ఎ. 17-37 గుంటలలో 25,212.15 చదరపుల విస్తీర్ణము గల భూమిలోని 35 చదరపు విస్తీర్ణము గల భూమి అవిభాజ్యభాగాలతోపాటు "అపర్ణ హిల్ పార్క్ అపార్ట్"గా పిలువబడే ప్రాజెక్ట్‌లో 1 బార్ పార్కింగ్ ఫ్లాట్‌తో పాటు కామన్ ఏరియాలతో సహా 1150 చదరపు కట్టబడి ప్రదేశముతో ఫ్లాట్ నెం.701లోని 7వ అంతస్తులో ఫ్లాట్ నం. 706 యావదాస్తి. సరిహద్దులు: ఫ్లాట్/భూమి సరిహద్దులు: ఉత్తరం: సర్వే నం. 275 (భాగము)లోని భూమి, దక్షిణం: సర్వే నం. 274 (భాగము)లోని భూమి, తూర్పు: కెపిఆర్ లేఔట్, పడమర: సర్వే నం. 272 & 273లోని భూమి, ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: స్టైయర్ కేస్, లిఫ్